


RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:2 సంచిక :6 సంపాదకులు: కలిచేటి వెంకయ్య సోమవారం 8 డిసెంబర్ 2025 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



## గోవా ప్రమాద ఘటనపై

# రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

ఢిల్లీ ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ : ఉత్తర గోవాలోని అర్పోరాలోని బిర్చ్ నైట్ క్లబ్ లో అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ఘటనలో 25 మంది మరణించగా 50 మందికి తీవ్రగాయాయలయ్యాయి. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవాలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు. బిర్చ్ నైట్ క్లబ్‌లో

మిగతా 2లో...

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న విరాట్ కోహ్లీ



విశాఖ ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ : సింహాద్రి అప్పన్న స్వామిని భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం కోహ్లీకి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. అధికారులు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..

# మా కుటుంబానికి మీరు కొండంత బలం




- కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమన్న మంత్రి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య... రెడ్ బుక్ ప్రస్తావన
- ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తామన్న లోకేశ్

వివరాలు 2లో



## గోవా నైట్ క్లబ్ జనరల్ మేనేజర్ అరెస్ట్

పనాజి ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ : గోవా అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించి నైట్ క్లబ్ జనరల్ మేనేజర్‌ని అరెస్ట్ చేసినట్లు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఒక ప్రకటనలో తెలిపారు. క్లబ్ యజమాని బిర్చ్‌బై రోమియో లేన్‌పై కూడా అరెస్ట్ వారెంట్ జారీ చేయబడిందని అన్నారు. అతనిపై కేసు నమోదైందని అన్నారు. గోవా నైట్‌క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి 12.00గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మంది మరణించిన సంగతి తెలిసిందే. పొగ కారణంగా ఊపిరాడక ఎక్కువమంది మరణించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తీవ్రగాయాలైన ఆరుగురిని ఆస్పత్రికి తరలించామని అన్నారు.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది: పవన్ కల్యాణ్

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు

కర్ణాటక ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్



ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.



## డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్, ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్

మిగతా 2లో...




## డిసెంబర్ 10 నాటికి సర్వీసులను క్రమబద్ధీకరించే అవకాశం : ఇండిగో

న్యూఢిల్లీ ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ : డిసెంబర్ 10 నాటికి విమాన సర్వీసులను క్రమబద్ధీకరించే అవకాశముందని ఇండిగో పేర్కొంది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం తలెత్తిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఇండిగో సంస్థ స్పందిస్తూ డిసెంబర్ 10 నాటికి సర్వీసులను క్రమబద్ధీకరించే అవకాశముందని తెలిపింది. నేడు దేశవ్యాప్తంగా తమ సంస్థ 650 విమానాలను రద్దు చేసిందని, మరో 1650 ఫ్లైట్లు రాకపోకలు సాగిస్తున్నట్లు వివరించింది.

# కేసీఆర్‌కు కేటీఆరే పెద్ద గుదిబండ: సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపామన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని స్పష్టం
- దేవరకొండ అభివృద్ధికి పలు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి
- పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి చేసేవారినే గెలిపించాలని పిలుపు

హైదరాబాద్, ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వరి ఉత్పత్తి, శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలనలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, త్వరలోనే విద్య, వైద్య రంగాల్లోనూ ఇదే స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న నల్లగొండ జిల్లా దేవరకొండలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా, ఆయన కుటుంబంపైనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులపాలు



చేసింది. తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్‌కు కేటీఆరే అతిపెద్ద గుదిబండ. ఆయన ఉన్నంతకాలం ఆ పార్టీని ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు" అని వ్యాఖ్యానించారు. గతంలో మంత్రులను సైతం ఇంట్లోకి రానివ్వని కేసీఆర్, ఇప్పుడు ఇద్దరు సర్పంచ్‌లను పక్కన పెట్టుకుని మంచి రోజులు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. తాము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లో ఓట్లు అడుగుతామని, బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిన చోట మాత్రమే ఓట్లు అడగాలని అన్నారు. తమ ప్రభుత్వం రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని తెలిపారు.నల్లగొండ జిల్లాకు జీవనాడి అయిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాము పనులు ప్రారంభిస్తే ప్రమాదం జరిగినప్పుడు కేసీఆర్, హరీశ్ రావు ఆనందపడ్డారని మండిపడ్డారు. ఎవరు అడ్డుపడినా ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి

మిగతా 2లో...

## గోవా ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ప్రమాదం చాలా బాధాకరమన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మోడీ ఆకాంక్షించారు. ఈ ఘటనపై గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో మాట్లాడినట్లు మోడీ పేర్కొన్నారు. మతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.
ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.
ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## కేసీఆర్‌కు కేటీఆరే పెద్ద గుదిబండ: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

తీరుతామని స్పష్టం చేశారు. దేవరకొండ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి చేసే కాంగ్రెస్ మద్దతుదారులనే గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై దూసుకెళ్లిన కారు 30 గొర్రెలు మృతి



అనంతపురం (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : గొర్రెల మంద పైకి తుఫాన్ కారు దూసుకెళ్లిన ఘటనలో 30 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన అనంతపురం జిల్లాలోని బెలుగుప్ప మండలంలో చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం కాలుపల్లి బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి తుఫాన్ కారు గొర్రెల ముందుపై దూసుకెళ్లింది. దీంతో 30 గొర్రెలు మృతి చెందాయి. దీంతో ఘటన స్థలంలో పెద్ద ఎత్తున రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ శివ హుటాహుటిన పోలీస్ సిబ్బందితో వెళ్లి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో సుమారు 4 లక్షల నష్టంవాటిలినట్లు గొర్రెల యజమాని తెలిపారు.

## నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో కీచక పర్వం



తిరుపతి (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో కీచక పర్వం వెలుగుచూసింది. ప్రొఫెసర్ విద్యార్థిని జీవితాన్ని నాశనం చేశాడు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని ప్రెగెంట్ చేశాడు. గత కొన్ని నెలలుగా విద్యార్థినితో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. విద్యార్థినితో లక్ష్మణ్ కుమార్ ఏకాంతంగా ఉన్న దృశ్యాలు మరొక అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి సెల్ ఫోన్‌లో రికార్డు చేసి విద్యార్థిని లోబరుచుకునే ప్రయత్నం చేశాడు. దీంతో విద్యార్థిని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదు చేసింది. అంతర్గత విచారణ జరిపి ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ సస్పెండ్ చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. ఇద్దరు ప్రొఫెసర్లపై కేసు నమోదు చేశారు.. సెల్ ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..
# మా కుటుంబానికి మీరు కొండంత బలం





- స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందన్న మంత్రి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి
- డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

డల్లాస్: ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు.
అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ, ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పా రు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంత పెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు .

### ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేశ్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

### ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు..
తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

### చంద్రబాబు దార్శనిక నాయకుడు

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

### వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేశ్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు, పవనన్న ఫొటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం.. సిద్ధం.. అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

### ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ, మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకు గాను 164 సీట్లు గెలిచి రికార్డ్ లు బద్దలు కొట్టాం.

### 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

## అయ్యప్ప స్వాములు ప్రయాణిస్తున్న బస్సు బోల్తా

- ఐదు మందికి స్వల్ప గాయాలు

గూడూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా బీ గుంటూరు నుంచి శబరిమలై కు అయ్యప్ప భక్తులతో బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆదివారం చిల్లకూరు మండలం జాతీయ రహదారి పై రైటర్ సత్రం సమీపంలో బోల్తా పడింది. ఈ సంఘటనలో 5 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు వివరాలు మేరకు గుంటూరు గురజాల ప్రాంతాల నుంచి 45 మంది అయ్యప్ప భక్తులతో శబరిమలైకు శనివారం రాత్రి బయలుదేరిన ప్రైవేటు ట్రావెల్ బస్సు రైటర్ సత్రం సమీపంలోకి వచ్చేసరికి జాతీయ రహదారిపై నిలిపి ఉన్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కకు బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ఐదు మందికి స్వల్ప గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై సురేష్ బాబు క్రేన్ల సాయంతో బోల్తాపడ్డ బస్సును పైకి లేపి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శబరిమలై కు వెళ్తున్న అయ్యప్ప



భక్తులు మరో బస్సు వచ్చేంతవరకు వేచి ఉండి అనంతరం శబరిమలైకు తరలి వెళ్లారు.



## జీఎస్టీ ఆఫీస్‌లో భారీ అగ్నిప్రమాదం

చెన్నై ( సింధూర దర్శిని) 7 డిసెంబర్ :చెన్నైలోని అన్నానగర్ లో గల జీఎస్టీ ఆఫీస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు రెండు, మూడు అంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఆరు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



నెల్లూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ నెల్లూరు జిల్లా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తవ్వకాల్లో బయటపడ్డ విగ్రహం

- గుడి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది



గూడూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం నక్కల కాల్వ కండ్రిగ సమీపంలో తవ్వకాలలో ఆదివారం ఒక విగ్రహం బయటపడటంతో దానికి స్థానికులు గుడి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది అక్కడకు చేరుకొని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. స్థానికుల వివరాల మేరకు గూడూరు జనార్దన్ రెడ్డి కాలనీకి చెందిన ఓ మహిళకు గత మూడు నెలలుగా కలలో అమ్మవారి కనిపించి నక్కల కాల్వ కండ్రిక ప్రాంతంలో తన విగ్రహం భూమిలో ఉందని చెప్పినట్లు తెలిపారు. కలలో అమ్మవారు కనిపించి నక్కల కాల్వ కండ్రిక ప్రాంతంలో తన విగ్రహం భూమిలో ఉందని చెప్పినట్లు తెలిపారు. ఆమె సూచనలు మేరకు ఆ ప్రాంతంలో తవ్వకాలు చేపట్టడంతో ఒకటిన్నర అడుగుల అమ్మవారి( కాళికామాత) విగ్రహం కనిపించిందని తెలిపారు. విగ్రహం బయటపడింది అని తెలుసుకున్న స్థానికులు అక్కడికి చేరుకుని విగ్రహానికి పసుపు పూసి పూజలు నిర్వహించారు. అనంతరం కొంతమంది తాత్కాలికంగా గుడి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించడంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. విగ్రహం బయలు పడిన విషయంతో పాటు నిర్మాణ పనులకు అనుమతులను తాసిల్దార్ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి అనంతరం పనులు చేపట్టాలని రెవెన్యూ సిబ్బంది సూచించారు. అయితే అక్కడ విగ్రహం ఎలా ఉంది అన్న విషయాలు తేలవలసి ఉంది.







## వి పి ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

# జిల్లా ప్రజలకు ఒక వరం

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



నెల్లూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ నెల్లూరు జిల్లా వి పి ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జిల్లా ప్రజలకు ఒక వరం అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.ఆదివారం ఉదయం నెల్లూరు కనుపర్తిపాడు లోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.మంత్రి నారాయణ కు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 85 మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా ట్రై సైకిళ్లను వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం దివ్యాంగుల పట్ల వారి సేవాభావానికి నిదర్శనంగా చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందే వేమిరెడ్డి దంపతులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అరుదైన విషయమని మంత్రి కొనియాడారు. రాజకీయాల్లో కూడా డబ్బులు సంపాదన కోసం రాలేదని కేవలం ప్రజలకు మరింత దగ్గరగా సేవలు అందించడమే లక్ష్యంగా వచ్చినట్లు చెప్పారు. వేమిరెడ్డి లాంటి పార్లమెంటు సభ్యులు తన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేమిరెడ్డి సహకారంతో 53,54 డివిజన్ ప్రజల కోసం షాదీ మహల్ పనులను మొదలుపెట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు వేమిరెడ్డి తో కలిసి నెల్లూరు నగరాన్ని మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### పేద ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ సేవలు

కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచే సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ నేత్ర, అమృత ధార వంటి అనేక సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు తమ వంతుగా మంచి చేయాలని లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ



- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి (సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 8 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఈ నెల 8 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హెచ్1బి వీసాలపై అమెరికాలో ఉంటున్న ఉద్యోగులు, విద్యార్థులకు భరోసా కల్పించండి

- మంత్రి లోకేష్‌కు వి శ్రీనివాసరావు లేఖ





అమరావతి (సింధూర దర్శిని) 7 డిసెంబర్: హెచ్1బి వీసాలపై అమెరికాలో ఉంటున్న ఉద్యోగులు, విద్యార్థులకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర మంత్రి లోకేష్ పర్యటన దోహదపడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున అమెరికా పర్యటనలో ఉన్న లోకేష్‌కు శనివారం ఆయన లేఖ రాశారు. నేటి నుండి 10వ తేదీ వరకు లోకేష్ అమెరికాలో పర్యటించనున్నట్లు మీడియా ద్వారా తెలుసుకున్నామని, తెలుగువారి నుండి పెట్టుబడులు ఆహ్వానించడానికి ఈ పర్యటన జరుపుతున్నట్లు ప్రకటించారని అది మంచిదేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. . అదే అమెరికాలో నేడు లక్షలాది మంది తెలుగు (ప్రత్యేకించి మన రాష్ట్రానికి చెందినవారు) వారు ఐటి తదితర ఉద్యోగాలు చేస్తున్నవారు, చదువు (ఎంఎస్)కుంటున్నవారు అభద్రతా భావంతో జీవిస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత, జీవన భద్రతకోసం అమెరికా ప్రభుత్వంతో కూడా మట్లాడాలని కోరారు. ఎన్నారైలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని, విదేశీ రెమిటెన్సెస్ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభాన్ని తట్టుకోడానికి కొంత వరకు తోడ్పడుతున్నాయని వివరించారు. ప్రస్తుతం అమెరికా విధానాల వల్ల వాటికి గండి పడుతోందని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడిని అరెస్టు చేసిన సందర్భంలో మొదటగా గళమెత్తినవారు వారేనని, 2024 ఎన్నికల్లోనూ సెలవులు పెట్టి టిడిపి విజయం కోసం కష్టి చేశారని వివరించారు. అలాంటి వారు నేడు మీ నుండి తగిన భరోసా, స్పందనరాక బాధతో ఉన్నారని పేర్కొన్నారు. నిత్యం జెన్‌జెడ్ లేదా యువతరం, ఐటి అంటూ మాట్లాడే ప్రధాని మోడీ ఒక్కసారి కూడా ఈ సమస్యపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడలేదని, కనీసం అమెరికా ప్రభుత్వంతో సంప్రదించలేదని విమర్శించారు. నేడు అనేక పెద్ద ఐటి కంపెనీలు (గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబియం, మెటా, అమెజాన్ తదితర) వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయని పేర్కొన్నారు. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ తదితర భారతీయ కంపెనీలు కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయని తెలిపారు. అనేక కంపెనీలు ఆంధ్రాకు వచ్చి కొత్తగా ఉద్యోగాలిస్తామని భ్రమపెడుతున్నాయని, అలాంటి కంపెనీలకు పెద్ద ఎత్తున రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నారని, వారి నుండి రాష్ట్రం వారికి ఉద్యోగాలిచ్చేందుకు ఎలాంటి హామీ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. పైగా ఉద్యోగులను, కార్మికులనుసులభంగా తొలగించడానికి చట్ట సవరణ (లేబర్ కోడ్స్) చేశారని, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని సవరించి అదనపు గంటలు పనిచేయాలని నిర్దేశించారని వివరించారు. మధ్యంతర వయస్సులో ఉన్నవారు అప్పులు చేసి ఇల్లు, కార్లు కొనుక్కున్నారని, పిల్లల చదువులు మధ్యలో ఉన్నాయని వివరించారు. ఇప్పుడు వారికి ఉద్యోగాలుపోతే (లే ఆఫ్, రిక్రూట్‌మెంట్) కనీసం ఇఎంఐలు కూడా కట్టుకోలేక కట్టుబట్టలతో వీధిన పడతారని తెలిపారు. వారు ఇంత సంక్షోభంలో ఉన్నా మీ నుండి స్పందన, సానుభూతి వ్యక్తం కాలేదని, ఆపే ప్రయత్నమూ చేయలేదని పేర్కొన్నారు. అమెరికాలో ఉంటున్నవారు తిరిగి ఇక్కడకు వస్తే వారికి ఉద్యోగాల కల్పన చేయలేకపోతే తీవ్ర నిస్పృహకు గురవుతారని, మంత్రిగా చొరవ తీసుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు, తొలగింపులు ఆపేందుకు భారత ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు, వివిధ కంపెనీల అధికారులతో మీకున్న సంబంధ బాధ్యవ్యాలను ఉపయోగించాలని కోరారు. రాష్ట్రం నుండి వేలాదిమంది అమెరికాలో ఉపాధి పొందుతూ రాష్ట్రాభివృద్ధికి తోడుగా నిలబడ్డ ఐటి తరగతిని, యువతరాన్ని ఆదుకోవడానికి ముందుకు రావాలని, భరోసా ఇవ్వాలని కోరారు. ఈ పర్యటనలో ఆ మేరకు మంత్రిగా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.





# వంతెన నిర్మించేందుకు చర్యలు

- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- జలదిగ్బంధంలో చిక్కుకున్న తిప్పగుంటపాలెం గ్రామస్తులను పరామర్శించిన ఎమ్మెల్యే
- వరద బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ
- అండగా ఉంటాం ఆందోళన చెందొద్దు

గూడూరు( సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా తిప్పగుంటపాళెం ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా వంతెన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని,ఈ మేరకు సీఎం చంద్రబాబుకు నివేదిస్తామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.చిల్లకూరు మండలంలో జలదిగ్బంధంలో చిక్కుకున్న తిప్పగుంటపాళెం గ్రామంలో ఎమ్మెల్యే మండల నాయకులతో పర్యటించారు.చిల్లకూరు మండలంలో జలదిగరేధంలో గత ఐదు రోజులుగా ఉన్న తిప్పగుంటపాళెం గ్రామానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ బోటులో వెళ్ళారు.అక్కడి ప్రజలతో మాట్లాడారు.వర్షాలకు తాము పడ్డ అవస్దలు అన్నీ వారు వివరించారు.టిడిపి నాయకుల సాయంతో స్దానికులకు ఎమ్మెల్యే చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..భారీ వర్షాలు తగ్గుముఖం పట్టినా ప్రజలు అవస్దలు పడుతున్నారని తెలిపారు.గతంలో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని,అయితే వైకాపా హయాంలో జరగలేదని తెలిపారు.భారీ వర్షాలు



కురిస్తే..తిప్పగుంటపాళెం జలదిగ్బంధంలో చిక్కుకుంటుందని,ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబుకు విన్నవిస్తామన్నారు.వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వరదల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలను పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆదుకుంటున్నారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తానంకి నానాజీ, మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, కోడూరు సతీష్ రెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు చిట్టేటి శ్రీనివాసులు( కీరవాణి) జానకిరామిరెడ్డి,లీలావతి,సుప్రజ,చిరంజీవి,పట్టాభిరామి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## హెూంగార్డుల సేవలను గుర్తిస్తాం

### ఎస్పి వకుల్ జిందాల్

గుంటూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : హెూంగార్డులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారి సేవలకు తగిన గుర్తింపు ఇస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హెూంగార్డు ఆవిరావే దినోత్సవం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు వ్యవస్థ పోలీసులకు అనుబంధంగా కొనసాగుతుందని, అత్యవసర పరిస్థితులు, సంఘ విద్రోహశక్తుల అణచివేత, ప్రక ృతి వైపరీత్యాలు వంటివి సంభవించి నప్పుడు పోలీస్ బలగాలతో పాటు సమానంగా ప్రజారక్షణ, సమాజ శ్రేయస్సు కోసం హెూంగార్డులు సేవలు అందిస్తున్నారని చెప్పారు. పోలీస్ సిబ్బందితో పాటు హెూంగార్డులు కూడా పోలీస్‌శాఖకు చెందిన అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 520 మంది హెూం గార్డులు పనిచేస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం అంటే ఎంతో బాధ్యతతో, క్రమశిక్షణతో మెలగడం అవసరమ న్నారు. క్రమశిక్షణ తప్పితే శాఖాపరంగా చర్యలు ఉంటాయ న్నారు. హెూం గార్డులకు ప్రారంభంలో ప్రభుత్వం గౌరవ వేతనం ఇచ్చేది కానీ ప్రస్తుతం వారికి జీతభత్యాలు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందని, ఎవరైనా హెూంగార్డు మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేల అందిస్తున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా అదనపు ఎస్పీ (ఎఆర్) ఎ.హనుమంతు పర్యవేక్షణలో హెూంగార్డుల రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో హెూంగార్డు అధికారి ఎమ్‌డి.సందాని పరేడ్ కమాండర్ గా కవాతు నిర్వహిం చారు. హెూంమ్ గార్డుల నుంచి ఎస్పి వకుల్ జిందాల్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందఠరేగా హెూంగార్డులకు నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలైన 27 మందికి బహుమతులను ఎస్పీ ప్రదానం చేశారు. పోలీస్ పరేడ్ మైదానం నుండి మూడు బొమ్మల సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని ఎస్పీ ప్రారంభి ంచారు. డిఎస్పీలు శ్రీనివాసులు, అబ్దుల్ అజీజ్, శ్రీనివాసరెడ్డి, అరవింద్, భానోదయ, ఎస్బి సిఐ శ్రీనివాసరావు, ఆర్ఐలు సురేష్, శ్రీహరిరెడ్డి, శివరామకృష్ణపాల్గొన్నారు.

## కెనడాలో భారీ భూకంపం..

## రిక్టర్ స్కేల్‌పై 7.0గా నమోదు



హైదరాబాద్ (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : కెనడాలోని యూకాన్ ప్రాంతం, అమెరికాలోని అలాస్కా సరిహద్దు మధ్య రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రతతో భారీ భూకంపం నమోదైంది. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, భూకంపం భూమి లోపల 10 కిలోమీటర్ల లోతులో సంభవించింది. భూకంప కేంద్రానికి దగ్గరలో కెనడాలోని హైన్స్ జంక్షన్, అలాస్కాలోని యాకుటాట్ పట్టణాలు ఉన్నాయి. అధికారులు పెద్ద ఎత్తున నష్టం లేదా గాయాల గురించి ఎలాంటి సమాచారం రాలేదని, సునామీ హెచ్చరిక కూడా జారీ చేయలేదని తెలిపారు.

# హైయ్యర్ పెన్షన్... రిటైర్డ్ కాబడిన ఆర్టీసీ కార్మికులందరికీ వర్తింపజేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్




గూడూరు( సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా హైయ్యర్ పెన్షన్... 01-09-2014 ముందు రిటైర్డ్ కాపడిన ఆర్టీసీ కార్మికులందరికీ వర్తింపజేయాలని...ఏ.పీ.ఎస్.ఆర్టీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి జిల్లా గూడూరు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనము నందు రెండవ మహాసభ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ అధ్యక్షులు బి.వి.రమణయ్య అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.గంగాధర్ పాల్గొనడం



జరిగింది. గూడూరు డివిజన్ సమస్యల పైన కార్యదర్శి కె.వి నారాయణ మాట్లాడుతూ గూడూరు డివిషన్ లో పెన్షనర్లు అనుభవిస్తున్న సమస్యల గురించి చర్చించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.గంగాధర్ మాట్లాడుతూ పెన్షనర్లను అనుభవిస్తున్న బాధలను గురించి ప్రతినిత్యం పోరాటం చేయుట గురించి తెలియజేశారు.1-09-2014 ముందు రిటైర్డ్ కాబడిన ఇ.పి.ఎస్-95 పెన్షన్స్ పొందుతున్న వారందరికీ ప్రైమరీ పెన్షన్ సక్రమంగా అమలు జరపాలని తెలియజేశారు. ఇ.పి.ఎస్.పెన్షన్ రూ.9000/లు మరియు డి.ఏ సాధన, చట్టపకారం గ్రాడ్యుయటి సాధన, రిటైర్మెంట్ కార్మికులందరికీ తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ పథకాలు వర్తింపజేయాలి. ప్రైమరీ పెన్షన్ కొరకు డబ్బులు చెల్లించినప్పటికీ నవంబర్ నుండి హైయ్యర్ పెన్షన్ చెల్లించకుండా ఉన్నందున అప్పులు తెచ్చి డబ్బులు కట్టి అనుభవిస్తున్న బాధల గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది గౌ రవాధ్యక్షులుగా జి.జె.గోపి,గౌరవ సలహాదారుగా ఎం.శేషయ్య, అధ్యక్షులుగా బి.వి.రమణయ్య, ఉపాధ్యక్షులు ఎస్.రత్నం, ఉదయ భాస్కర్,డి.తిరుపాలు,కె. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణరావు, సహాయ కార్యదర్శి కె.రాజయ్య, పి. మనోహరం, నాగూరయ్యా, టి. విజయలక్ష్మి, ట్రెజరర్ గా వై. హరినాథ్, కమిటీ సభ్యులు సి.హెచ్.పెంచలయ్య, కె. తిరుపతమ్మ,కే.రమణమ్మ,వి. గిరి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా కార్యదర్శి ఎం.అర్.రెడ్డి, గౌరవ సలహాదారులు శంకరయ్య ,చంద్రమౌళి,వి.పి. నరసింహారెడ్డి, రామసుబ్బయ్య, తిరుపతి డివిజన్ రాష్ట్ర కార్యదర్శి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించిన వెనిజులా, టర్కీ



కారకాస్ : అమెరికా బెదిరింపుల నేపథ్యంలో వెనిజులా, టర్కీలు తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. 2026లో వెనిజులా-టర్కీ జాయింట్ కమిషన్ వి సమావేశం సందర్భంగా వెనిజులాను సందర్శించాలని అధ్యక్షుడు ఎర్డోగన్‌కు అధికారిక ఆహ్వానం పంపారు. వెనిజులా అధ్యక్షుడు మదురో ఆదివారం టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కరేబియన్ తీరంలో సైనిక మోహరింపు, శాంతిని మరియు వెనిజులా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా చేపట్టిన చర్యలపై టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టం, ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని పునరుద్ఘాటించారు. యుద్ధోన్మాద ప్రకటనలు, సైనిక ఆదేశాలతో సహా అమెరికా ఇటీవలి బెదిరింపులు చట్టవిరుద్ధమైనవి, అసమానవమైనవి, అనవసరసమైనవి మరియు మితిమీరినవని మదురో పేర్కొన్నారు. బాహ్య ఒత్తిడి ఉన్నప్పటికీ, ముఖ్యంగా క్రిస్మస్ సీజన్‌లో తమ దేశం రాజకీయ స్థిరత్వం, స్థిరమైన ఆర్థిక వృద్ధి, వరుసగా 18 త్రైమాసికాల విస్తరణ మరియు జాతీయ ఐక్యత వాతావరణంతో ముందుకు వెళు తోందని మదురో హామీ ఇచ్చారు. ఇటీవల టర్కీ, వెనిజులాలో జరిగిన ఉత్సవాల్లో ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక మరియు సోదరసంబంధాలను పెంచాయని అన్నారు. స్వల్పకాలంలో వాణిజ్యాన్ని 3 బిలియన్ డాలర్లకు పెంచాలనే ఉమ్మడి లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. పర్యాటకులు, వ్యాపారవేత్తలు మరియు పెట్టుబడిదారుల ప్రవాహానికి కీలకమైన టర్కీ ఎయిర్‌లైన్స్ నిర్వహించే ప్రత్యక్ష కారకాస్- ఇస్తాంబుల్ ఎయిర్ కనెక్షన్‌ను వెంటనే పున:స్థాపించనున్నామని అన్నారు.




# సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం





**◂ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

గూడూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ తిరుపతి జిల్లా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా చేయూత అందిస్తున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన నగదు చెక్కులను ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద మంజూరైన 23 లక్షలా 74 వేలా 944 రూపాయల నగదు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఇప్పటి వరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న వారికి నాలుగు కోట్ల వరకు సీఎం సహాయనిధి కింద అందించడం జరిగిందని తెలిపారు.గత వైకాపా హయాంలో రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోవాలని,లబ్దిదారులందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు రాజు, శివ కుమార్,రహీమ్,బిల్లు చెంచు రామయ్య పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి , ఇబ్రాయిల్ కుమార్ ,పెనుబోలు జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనం మారితేనే సమాజం మారుతుంది

- ◂ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
- ◂ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి
- ◂ ప్రజలకు ఆదర్శంగా నిలిచి రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంచాలి
- ◂ ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు హెల్మెట్ వినియోగాన్ని ముఖ్యతను తెలపాలి
- ◂ జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు



రేణిగుంట( సింధూర దర్శిని) 7 తిరుపతి జిల్లా మార్పు అనేది చెప్పడం వల్ల కాదు.. చెప్పేవారు కూడా మారి ఉండాలి...ఈ నానుడిని స్ఫూర్తిగా తీసుకుని, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే అత్యంత ముఖ్యమైన లక్ష్యంతో ఒక కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో యువత రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో ఇటువంటి విషాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నిర్ణయించారు.ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందే ముందుగా నియమాలు పాటిస్తే ప్రజల్లో మరింతగా అవగాహన పెరుగుతుందని, భద్రతపై విశ్వాసం పెంపొందుతుందని ఆయన స్పష్టంగా తెలిపారు. మనం మారితేనే సమాజం మారుతుంది అనే భావంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ ఆదేశాలకు అనుగుణంగా, శనివారం రేణిగుంట పోలీస్ వారు ముందడుగు వేసి ఆదర్శప్రాయంగా ఈ చర్యను అమలులోకి తెచ్చారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది నుండి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, రేణిగుంట ఎస్డీపీవో శ్రీనివాస రావు , గాజులమండ్యం సీఐ మంజునాథ్ మరియు స్టేషన్ సిబ్బంది సమక్షంలో మొత్తం 36 హెల్మెట్లు పోలీసు సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ పంపిణీతో పాటు భవిష్యత్తులో డ్యూటీకి వెళ్లే ప్రతి పోలీసు సిబ్బంది హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనీ మరోసారి దృఢంగా సూచించారు.
ఈ సందర్భంగా రేణిగుంట పోలీసు అధికారులు మాట్లాడుతూ పోలీసులే ముందుగా నిబంధనలు పాటిస్తే ప్రజలు కూడా సహజంగానే భద్రతా నియమాలను పాటిస్తారని, హెల్మెట్ వినియోగం ప్రాణాలను రక్షించే అత్యంత ముఖ్యమైన అంశమని గుర్తుచేశారు. సిబ్బందికి భద్రత, సంక్షేమం, దృష్టిలో ఉంచుకని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చివరిగా, తిరుపతి జిల్లా పోలీసులు పౌరులకు విజ్ఞప్తి చేస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్‌ను అలవాటుగా ధరించాలని, నిర్లక్ష్యం ప్రాణాలను హరిస్తుందనే విషయం మరవకూడదని స్పష్టంగా తెలియజేస్తున్నారు. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# గంజాయి రవాణా, విక్రయం కేసులో 8 మంది అరెస్టు



గుంటూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : గంజాయి రవాణా, విక్రయం, వినియోగిస్తున్న కేసుల్లో నల్లపాడు పోలీసులు 8 మందిని అరెస్టు చేశారు. వారి నుండి 3.195 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ఆరుగురు గతంలో పలు కేసుల్లో నిందితులే. ఈ మేరకు వివరాలను సౌత్ డిఎస్పీ భానోదయ శనివారం నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియాకు వెల్లడించారు. అరెస్టయిన వారిలో గుంటూరుకు చెందిన ముప్పిరి సుబ్బారావు, వేముల యోహాన్, షేక్ షఫీ, గాజులవర్తి హర్షవర్ధన్‌చంద్, షేక్ ఇమ్రాన్, షేక్ షరీఫ్, నిమ్మగడ్డ వెంకటేష్, షేక్ ఆసిఫ్ ఉన్నారు. ప్రధాన నిందితుడు ముప్పిరి సుబ్బారావు గంజాయి, మద్యపానం అలవాటు కారణంగా వేముల యోహాన్, షేక్ షఫీ, గాజులవర్తి హర్షవర్ధన్‌లతో పరిచయం ఏర్పరచుకున్నాడు. గంజాయి రవాణా ద్వారా డబ్బు సంపాదించవచ్చని వారిని ఒప్పించడంతో నిందితులు సుమారు నెల క్రితం విజయవాడ రైల్వేస్టేషన్ నుండి ఒడిశా రాష్ట్రంలోని అలసందాపూర్ ప్రాంతానికి వెళ్లి 6 కిలోల గంజాయిని కిలో రూ.2 వేల చొప్పున కొనుగోలు చేశారు. తరువాత ఆ గంజాయిని గుంటూరులో తమ పరిచయస్తులకు విక్రయించారు. నిందితులను పెదపలకలూరు రోడ్డు నారాయణ కాలేజీ మార్గంలోని గొల్లవారిపాలెం డొంక వద్ద ఉండగా అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ భానోదయ, నల్లపాడు సిఐకే. వంశీధర్ తెలిపారు.



## తుంగభద్ర ఎగువ కాలువకు గండి

అనంతపురం (సింధూర దర్శిని) 7 డిసెంబర్ : తుంగభద్ర ఎగువ కాలువ 113 / 557 కిలోమీటరు వద్ద డి హిరేహాల్ మండలం నాగలాపురం గ్రామ సమీపంలో ఎగువ కాలువకు ఆదివారం ఉదయం గండిపడింది. దీంతో పెద్ద ఎత్తున నీరు అండర్ టన్నల్ ద్వారా దిగువన వెళుతున్నాయి. కాలువ అండర్ టర్నల్ సైడ్ వాల్ దెబ్బతిని కూలింది. దీంతో స్థానిక రైతులు తుంగభద్ర ఎగువ కాలువ అధికారులకు సమాచారం అందించారు. ఎగువ కాలువ గట్లు పలుచోట్ల బలహీనంగా ఉండటంతో తరచూ గండ్లు పడుతున్నాయి. నీరు పెద్ద ఎత్తున వృధా కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే గండి పూర్తి బలహీనంగా ఉన్న చోట గట్టుకు మరమ్మతులు చేపట్టాలని, రైతులు తుంగభద్ర ఎగువ కాలువ అధికారులను కోరుతున్నారు.









## అంగరంగ వైభవంగా ధర్మకర్తల మండలి అధ్యక్షుల ఆత్మీయ సమావేశం

**◂ భారీ గజమాలతో ఘనస్వాగతం**

**◂ భారీ కేక్ కటింగ్**

కాణిపాకం (సింధూర దర్శిని) 7 డిసెంబర్ చిత్తూరు జిల్లా బీ కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారికి మరియు సభ్యుల ఆత్మీయ అభినందన సభ అత్యంత రంగ రంగ వైభవంగా దేవస్థానం అతిథి గృహం దగ్గర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ బోత్ హరి ప్రసాద్, వర్ణికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్మన్ హేమలత, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , బోర్డు సభ్యులు నియోజకవర్గ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ బారిన పడద్దు.. జీవితం నాశనం చేసుకో వద్దు




గుంటూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్: మంచు తెరలను చీల్చుకుంటూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా గుంటూరులో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీ జరిగింది."సంకల్పం గా " సాగిన "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా పోలీస్ విభాగం, ఈగల్ విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో %-% సైకిల్ తొక్కు బ్రో" ర్యాలీ నిర్వహించారు. ఆదివారం అడవి తక్కెలపాడు లోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో "ఫిట్ ఇండియా కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య సమాజ నిర్మాణమే "సంకల్పం (గుంటూరు జిల్లా పోలీస్)" గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో (ఈగల్)" అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు, అరికట్టడానికి అమల్లో ఉన్న కఠిన చట్టాలను తెలియజేస్తూ రూపొందించిన ప్లే కార్డులు, స్లోగన్లు, పాటలు ప్రదర్శిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద నుండి ప్రారంభమై స్వర్ణ భారతి నగర్, %జీఖజ% కాలేజీ రోడ్డు, గుజ్జనగుండ్ల సర్కిల్, స్వామి థియేటర్ సెంటర్, కాలేజీ, పట్టాభిపురం ఫ్లై ఓవర్ మీదుగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానం వరకు కొనసాగింది. టిడ్కో గృహ సముదాయాలు, స్వర్ణ భారతి నగర్, టిజెపిఎస్ కాలేజ్ సెంటర్లలో ప్రజలకు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ అవగాహన లేకుండా సరదా కోసం, స్నేహం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, యువత జైలు పాలవుతున్నారని వారి కుటుంబాలు ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఎన్ డి పి ఎస్ చట్టం చాలా కఠినమైనదని, ఒక్కసారి డ్రగ్స్ వినియోగిస్తూ పట్టుబడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారన్నారు. ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని, విదేశాలకు వెళ్లలేరని, వారి జీవితాంతం దేశంలో ఎక్కడ ఉన్న పోలీసులు నిఘా పెట్టి కొద్దిపాటి అనుమానం ఉన్న తిరిగి జైలుకు పంపుతారని వివరించారు. అవగాహన లేక డ్రగ్స్ కు అలవాటు పడి జైలు పాలైన పలువురి విద్యార్థులు, యువత విషాదగాథలను తెలియజేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టడం అవగాహన కల్పిస్తున్న ఈగల్ విభాగంలో ప్రతి ఒక్కరు సభ్యులే అన్నారు. ముఖ్యంగా ప్రతి అమ్మ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడంలో ఈగల్ కు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. విద్యార్థులు, యువత తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వినియోగానికి ఆకర్షణ కాకుండా తల్లులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించాలని, వారి ప్రవర్తన పై కొద్దిపాటి అనుమానం ఉన్న ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందిస్తే ప్రాథమిక దశలోనే వారు డ్రగ్స్ అలవాటు పడకుండా రక్షించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. . మాదకద్రవ్యాలు దేశభద్రత సంబంధించిన అంశమని, దేశాన్ని ప్రేమించే వారు డ్రగ్స్ ను వినియోగించరని తెలిపారు. ప్రస్తుతం దేశానికి పొరుగున ఉన్న కొన్ని దేశాలు నార్కోటిక్ టెర్రరిజం ద్వారా దేశంలో అలజడులు సృష్టించి అంతర్గతంగా బలహీన పరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారన్నారు. డ్రగ్స్ కొనుగోలు వల్ల చెల్లించే ఆదాయంలో ఎక్కువ భాగం టెర్రరిస్ట్ గ్రూపులు అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు అందుతుందన్నారు. రాష్ట్రంలోని దాదాపు 70 లక్షల మంది యువతను డ్రగ్స్ నుంచి కాపాడేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అవగాహన ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు ఎక్కువగా ఆకర్షితులు అవటానికి అవకాశం ఉన్న విద్యార్థులు, యువత లక్ష్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనార్ధాలు పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సరదాగా డ్రగ్స్ ను వినియోగిస్తే వారికి తెలియకుండానే అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందువలన డ్రగ్స్ కు అలవాటు పడకుండా ముందస్తుగానే ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు, యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈగల్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికట్టడానికి పకడ్బందీగా ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తోక్కు బ్రో వంటి కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. గౌరవ ప్రధానమంత్రి ఫిట్ ఇండియా ఉద్యమంలో బాగంగా ప్రజలు ఫిట్ గా ఉండాలంటే సైకిల్ త్రొక్కాలని పిలుపునిచ్చారన్నారు. మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందువలన యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ మాదక ద్రవ్యాలపై అవగాహన కోసం నిర్వహిస్తున్న సంకల్పం కార్యక్రమంకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు.



## ఆకర్షించిన చిన్నారుల కూచిపూడి ప్రదర్శన

### 500 మందితో నఅత్యప్రదర్శన చేస్తున్న కూచిపూడి కళాకారులు

గుంటూరు (సింధూర దర్శిని) 7 డిసెంబర్: స్థానిక రామకృష్ణకవి కళాక్షేత్రంలో చిన్నారులు ప్రదర్శిస్తున్న మహానాట్యనీరాజనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో 500 మంది విద్యార్థులతో ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు మయూరాలు పురివిప్పి నాట్యం చేస్తున్నట్లు సందర్శకులను తన్మయత్వంలోకి తీసుకెళ్ళాయి. బల్లిమంత శివరామకృష్ణ ఫౌండేషన్, రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సంయుక్తంగా తెనాలిలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న తెలుగు సాహితీ సాంస్కృతిక మహొత్సవాలు ఆఖరి రోజుకు చేరుకున్నాయి. సీతాకోకచిలుకలు పువ్వుల మధ్యన విహరిస్తూ చుట్టూ ఉన్న సందర్శకులను నఅత్యంలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రదర్శనలు ఆనంద డోలికల్లో ముంచెత్తాయి. చిన్నారి కళాకారిణిలు పలుకుతున్న హావభావాలు, ముఖకవళికలు, లయబద్ధమైన అడుగులు, నెమలి వంటి అందమైన హస్తముద్రలు, భంగిమలు వీక్షకులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తాయి. నృత్య ప్రదర్శనలు మయూరాలు పురివిప్పి నాట్యం చేస్తున్నట్లు, సీతాకోకచిలుకలు జనసంద్రంలో చుట్టూ ఎగురుతున్నట్లు కనువిందు చేస్తున్నాయని కార్యక్రమ నిర్వాహకులు చందు సుబ్బారావు, బల్లిమంత కృష్ణ మాస్టారు పేర్కొన్నారు. నాట్య గురువులు నిర్మల రమేష్, వెంకటలక్ష్మి, రంగనాయకి, వసంత దుర్గ, బాల త్రిపుర సుందరి, యామిని, రామచంద్ర మూర్తిలను పలువురు అభినందించారు.



## గోదావరిలో నిలిచిన పంటు.. ప్రయాణికుల బెంబేలు



అంబేద్కర్ కోనసీమ (సింధూర దర్శిని) 7 డిసెంబర్: సఖినేటిపల్లి రేవులో వశిష్ట గోదావరి నది మధ్యలో ప్రయాణికులతో గోదావరి దాటుతున్న పంటు సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. సుమారు అరగంటసేపు ప్రయాణికులు, వాహనాలతో ఆగిపోవడంతో పంటుపై ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మధ్య ప్రతీ రోజూ వేలాదిమంది పంటుపై రాకపోకలు సాగిస్తుంటారు. ఆదివారం ఉదయం నరసాపురం వైపు నుంచి సఖినేటిపల్లి రేవుకు వస్తున్న పంటు సాంకేతిక సమస్యలతో సుమారు అరగంటకు పైగా గోదావరి మధ్యలోనే నిలిచిపోయింది. ఆ సమయంలో సుమారు 80 మంది ప్రయాణికులు కాగా, ఒక కారుతో పాటు సుమారు 20 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. పంటులో ఇంజన్ మొరాయించడంతో నది మధ్యలో నిలిచిపోయింది. ఐతే సఖినేటిపల్లి రేవులో గోదావరిపై అంతర్వేది సాగర సంగమం నుండి వెలువడే సముద్రపు ఆటుపోట్ల ప్రభావం పూర్తిగా ఉంటుంది. దీనికరణంగా నిలిచిపోయిన పంటు స్థిరంగా ఉండక పాటు ప్రభావానికి నెమ్మదిగా కదులుతూ సముద్రపు వైపుకు సాగుతుండటంతో పంటులో ప్రయాణిస్తున్న మహిళలు, పిల్లలు ఆందోళనకు గురయ్యారు. పంటు నిర్వాహకులు సరైన విధంగా స్పందించకుండా, మరమ్మత్తులు చేసే ప్రయత్నాలు చేయడంతో అరగంటకు పైగా బిక్కు బిక్కుమంటూ ప్రయాణికులు అందోళనతో గడిపారు. చివరకు నిలిచిపోయిన పంటుకు తాడుని కట్టి, ఇదే రేవులో ప్రయాణం సాగిస్తున్న మరొక పంటు సాయంతో సఖినేటిపల్లివైపుకు చేర్చడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకొన్నారు. పంటుని పర్యవేక్షించాల్సిన అధికారులు రేవుపాటదారులకు వత్తాసుపలుకుతూ ప్రయాణికుల భద్రత గాలికి వదిలేస్తున్నారని వాపోతున్నారు.

## బడికి రాని విద్యార్థి.. ఇంటి ముందు టీచర్లు, విద్యార్థుల ధర్నా!



భద్రాద్రి కొత్తగూడెం (సింధూర దర్శిని) 7 డిసెంబర్: బడికి సక్రమంగా హాజరుకాని ఓ విద్యార్థిని తిరిగి పాఠశాలకు రప్పించేందుకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు వినూత్న నిరసనకు దిగారు. ఏకంగా ఆ విద్యార్థి ఇంటి ముందే ధర్నా నిర్వహించారు. ఈ ఆసక్తికర ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం నిమ్మలగూడెంలో శనివారం జరిగింది. నిమ్మలగూడెం గిరిజన పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నక్క మనోవరుణ్ అనే బాలుడు 4వ తరగతి చదువుతున్నాడు. కొన్ని రోజులుగా అతడు బడికి సరిగా రావడం లేదు. వచ్చినా ఉపాధ్యాయుల కళ్లుగప్పి తిరిగి ఇంటికి వెళ్లిపోతున్నాడు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయురాలు రుక్మిణి పలుమార్లు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, కౌన్సెలింగ్ నిర్వహించినా వారిలో మార్పు రాలేదు. దీంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులతో కలిసి శనివారం మనోవరుణ్ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన చేపట్టారు. ప్రతి చిన్నారి విద్యా హక్కును కాపాడటం, ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా చూడటం తమ బాధ్యత అని, ఆ విషయం తెలియజేయడానికే ఇలా చేశామని హెచ్ఎం రవి తెలిపారు.ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల నిరసనతో బాలుడి తల్లిదండ్రులు స్పందించారు. సోమవారం నుంచి తమ కుమారుడిని తప్పనిసరిగా బడికి పంపిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు : జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం (సింధూర దర్శిని) 7 డిసెంబర్: : జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అనవసరమైన ఆందోళన లేకుండా పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులకు, ప్రజలకు సూచించారు. స్క్రబ్ టైఫస్‌పై సమగ్ర సమాచారం అందించిన కలెక్టర్ ప్రజలకు జాగ్రత్తలు, లక్షణాలు, చికిత్స గురించి తెలియజేశారు. మైట్స్ అనే చిన్న పురుగులు కరిచినప్పుడు వచ్చే జ్వర వ్యాధినే స్క్రబ్ టైఫస్ అంటారని, ఈ వ్యాధిని సమయానికి గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. సాధారణ లక్షణాలైన అకస్మాత్తుగా వచ్చే అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, కళ్లు ఎర్రబడ్డట్టు కనిపించడం, దగ్గు, శ్వాసలో స్వల్ప ఇబ్బంది వాంతులు, పొట్టలో అసౌకర్యం అనిపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. కాటు వచ్చిన చోట చిన్న నల్ల మచ్చ లేదా గాయం లాంటి బట్టు కనిపించడం జరుగుతుందని, ఇది దుస్తుల కింద ఉండే భాగాల్లో ఎక్కువగా కనిపిస్తుందని, సాధారణంగా నొప్పి ఉండదని తెలిపారు. శరీరంపై ఎర్రబడ్డ దద్దుర్లు, లింఫ్ నోడ్స్ వాపు ఆహారం తినాలనిపించకపోవడం లాంటివి కూడా ఉంటాయని తెలిపారు. తగ్గని అధిక జ్వరం, శ్వాసలో ఇబ్బంది, మతిమరుపు, గందరగోళం, మూత్రం తగ్గడంలాంటివి సంబవిస్తే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్ష చేయించుకుని అక్కడ అందించే ఉచిత మందులతో పూర్తిగా నయమవుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. గుర్తించిన వెంటనే వైద్యసేవలు పొందితే స్క్రబ్ టైఫస్ పూర్తిగా నయం అవుతుందని, ఈ వ్యాధి భయపడాల్సినది కాదని, జాగ్రత్తలు పాటించడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం అని కలెక్టర్ సూచించారు.

# ప్రశ్నార్థకంగా మారిన రెవెన్యూ ప్రక్షాళన



అమరావతి (సింధూర దర్శిని) 7 డిసెంబర్: రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడుతున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనేన్నట్లు దర్శనమిస్తున్నాయి. పిజిఆర్ఎస్‌లో ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో అత్యధిక శాతం దరకాస్తులు రెవెన్యూశాఖ నుంచే అందుతుండటం ఆశాఖ పనితీరుకు అద్దంపడుతోంది. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు సైతం క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడం లేదంటూ రైతుల్లో ఆందోళన నెలకొంది. భూములు రీసర్వే జరిగిన గ్రామాల్లో సైతం భూ వివాదాలు తగ్గకపోవడానికి ప్రధానంగా జాయింట్ ఎల్‌పిఎమ్‌లే కారణమని అన్నదాతలు పేర్కొంటున్నారు. రెవెన్యూలో పెండింగ్ దరకాస్తులు పెరిగిపోతుండటం పట్ల ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. పెండెన్సీని తగ్గించే కార్యక్రమంలో భాగంగా సాధా బైనామా (అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్) భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువును మరోసారి పొడిగించింది. పారమ్-10 ద్వారా దరకాస్తులు చేసుకునేందుకు చిన్న, సన్నకారు రైతులకు 2027 డిసెంబరు31వరకు గడువు తేదీని పెంచింది. ఈ దరకాస్తులను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు. ఇది సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు రైతులకు చివరి అవకాశంగా పరిగణించాలని ప్రభుత్వం పేర్కొంటోంది. సింపుల్‌గా జరగాల్సిన సాదాబైనామా ప్రక్రియకు క్షేత్రస్థాయిలోని ఉద్యోగులు ఉదారంగా వ్యవహరించకపోవడం వల్లనే ఈ ప్రక్రియ ఆలస్యం అవుతోందని ప్రభుత్వం భావిస్తోంది. చిన్న చిన్న విషయాలను అడ్డుపెట్టుకుని క్షేత్రస్థాయిలో ఫైళ్లను క్లియర్ చేయకపోవడమే కారణమని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సాదాబైనామాలోపై గడువును పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ విస్తీర్ణంలో తేడాలను సరిదిద్దాలని రైతులు నెత్తీ నోరు కొట్టుకుంటున్నా పరిష్కరించే నాధుడే కనబడటం లేదని వాపోతున్నారు. పిజిఆర్ఎస్‌లో ఇచ్చే వినతులకు పెద్దగా స్పందన కనబడకపోవడంతో చివరికి టిడిపి కార్యాలయంలో ప్రజా వినతుల దినోత్సవం రోజున కూడా పెద్ద ఎత్తున రైతులు వినతులు అందుతున్నాయి. తమ గ్రామంలోని సర్వే నెంబరు 210లో 0.85 సెంట్ల భూమి తనకు ఉందని, 2001లో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసినప్పటికీ రీ సర్వేలో ఈ భూమి 0.85 సెంట్లు మాత్రమూ చూపించారని, సరిచేయమని ఎన్ని సార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేక పోయిందంటూ ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్ల గ్రామానికి చెందిన రంగమ్మ మంత్రి కొల్లు రవీంద్రకు ఫిర్యాదు చేసింది. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరానికి చెందిన త్రివేణి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు సర్వే నెంబరు 799/1ఎలో 20 సెంట్ల భూమి తనకు రాసి ఇచ్చారని అందులో 10 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్ చేశారని మిగిలిన 10 సెంట్లు ఆన్‌లైన్ చేయమని అడుగుతున్నా పట్టించుకునే వారే లేక పోయారని ఆమె వాపోయారు. ఇదే తరహాలో తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదంటూ పలువురు టిడిపి అగ్రనేతలకు ఫిర్యాదులు చేసే వారి సంఖ్య రోజు రోజుకీ గణనీయంగా పెరుగుతోంది. భూములు సమస్యలు పరిష్కరించకపోవడం, వెబ్‌ల్యాండ్‌లో పూర్తి స్థాయి విస్తీర్ణం నమోదు చేయకపోడంతో రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడు తున్నారు. జాయింట్ ఎల్‌పిఎమ్‌ల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో ఆయా భూ యజమానులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇకనైనా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు ప్రజాసేవలో నిమగమయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిక్కోలులో గుప్పుమంటున్న గంజాయి



శ్రీకాకుళం (సింధూర దర్శిని) 7 డిసెంబర్: సిక్కోలులో గంజాయి గుప్పుమంటోంది. మూడేళ్ల కాలంలో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఒడిశా నుంచి విరివిగా జిల్లాలోకి గంజాయిను తీసుకొస్తూ వినియోగం, విక్రయాలు చేస్తున్నారు. పట్టుబడుతున్న వారిలో ఎక్కువ మంది 20 నుంచి 40 ఏళ్ల లోపే ఉంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల కొందరు, ఉపాధి లేక మరికొందరు డబ్బులు వస్తాయనే ఆశతో గంజాయి రవాణా వైపు ఆకర్షితులవుతున్నారు. మరోవైపు ఒడిశా నుంచి జిల్లా మీదుగా యథేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా సాగుతోంది. శ్రీకాకుళం మీదుగా రోడ్డు, రైలు మార్గాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు పెద్ద మొత్తం గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాతో పాటు చాప కింద నీరులా వినియోగం పెరుగుతోంది. పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్న వారిలో అత్యధిక మంది యువకులే ఉంటున్నారు. తక్కువ ధరకు ఒడిశా నుంచి కొనుగోలు చేసి ఎక్కువ మొత్తానికి ఇక్కడ విక్రయిస్తున్నారు. గంజాయి కోసం శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం, నరసన్నపేట, ఎచ్చెర్ల, పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు వారం, పది రోజులకోసారి ద్విచక్ర వాహనాలపై ఒడిశాకు వెళ్తున్నట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో తీసుకొస్తే పోలీసులకు అనుమానం వస్తుందని రెండు నుంచి నాలుగు కేజీల వరకు తీసుకొస్తున్నట్లు సమాచారం. పోలీసుల నుంచి తప్పించుకోవడానికి మారుమూల మార్గాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో కేజీ రూ.రెండు వేల నుంచి రూ.3 వేల వరకు కొనుగోలు చేసి తీసుకొస్తున్నట్లు సమాచారం. వారు వినియోగించడంతో పాటు స్నేహితులు, తెలిసిన వారికి పొట్లాల్లో పెట్టి విక్రయిస్తున్నారు. పరిమాణం మేరకు ఒక్కొక్కటి రూ.వంద, రూ.300, రూ.500, రూ.వెయ్యి వరకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. యువతలో ఉన్న బలహీనతను అనువుగా తీసుకుని గంజాయి ముఠా వీరిని ఉచ్చులోకి లాగుతోంది. ఆంధ్రా-ఒడిశా బోర్డరు మల్కన్‌గిరి, ఆర్ ఉదయగిరి, మోహన, గజపతి బ్లాకుల్లో ఉన్న మారుమూల కొండలు, అటవీ ప్రాంతాల్లో గంజాయిని విరివిగా పండిస్తున్నట్టు సమాచారం. దీనిని దళారులు ఒడిశా సరిహద్దు వరకు వరకూ తీసుకొచ్చి అక్కడ నుంచి కూలీలు, చిన్న చిన్న దళారులకు అప్పగిస్తున్నారు. నిఘా లేకపోతే రైలు మార్గం, నిఘా ఎక్కువైతే రోడ్డు మార్గం గుండా గంజాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గంజాయిని బస్సులు, కార్లు, రైళ్లలో మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలకు తరలించి, అక్కడ దళారులకు అందజేస్తున్నారు. తమకు నిజమైన వ్యాపారి ఎవరనేది తెలియదని, కనీసం వారి ఫోన్ నంబర్లూ అందుబాటులో ఉండవని కూలీలు చెప్తున్నారు. కేవలం దళారులు ఫోన్ చేసి ఫలానా వ్యక్తి వేసుకున్న దుస్తుల కలర్, ఎత్తు ఆధారాలు చెప్పి సరుకు ఇవ్వాలని ఆదేశిస్తారు. ఆ ఆనవాళ్ళ ప్రకారం గంజాయి నిల్వలు అందజేస్తామని పోలీసు దర్యాప్తులో నిందితులు అంగీకరిస్తున్న పరిస్థితి ఉంది.

యువతను రొంపిలోకి దించుతున్న ముఠా శ్రీకాకుళం నగరానికి చెందిన ఓ యువకుడు ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద రెండు కేజీ గంజాయితో పోలీసులకు దొరికాడు. అతడు వినియోగించడంతోపాటు తెలిసిన వారికి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ వంతెన వద్ద కొన్ని వారాల కిందట తొమ్మిది మంది యువకులు 17 కేజీల గంజాయితో పోలీసులకు దొరికారు. అంతా 18 నుంచి 25 ఏళ్ల లోపువారే. గత నెల ఒకటిన పోలీసులు పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా ఐదుగురు 85 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. అందులో 20 ఏళ్లు కూడా నిండని వారు ముగ్గురు ఉన్నారు. గంజాయి రవాణా చేసి అక్కడున్న మధ్యవర్తికి అందజేస్తే రూ.10 వేలు వస్తాయని చెప్పడంతో తరలిస్తుండగా దొరికిపోయినట్లు పోలీసులకు చెప్పారు. తమిళనాడు తూత్కుడి జిల్లాకు చెందిన మారీష్ రాయగడ ప్రాంతానికి చెందిన రాహుల్ వద్ద 14 కేజీల గంజాయి కొనుగోలు చేసి పలాస రైల్వేస్టేషన్‌లో పోలీసులకు పట్టుబడ్డారు.

# వివాహంపై స్మృతి మంధాన కీలక ప్రకటన



ముంబయి (సింధూర దర్శిని) 7 డిసెంబర్: తన వివాహంపై రద్దయినట్లు భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఆదివారం కీలక ప్రకటన చేశారు. తన వివాహం రద్దయిందని ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ పలాస్ ముచ్చల్‌తో నవంబర్ 23న ఆమె వివాహం జరగాల్సి వుంది. అయితే స్మృతి తండ్రి అనారోగ్యానికి గురికావడంతో వివాహం రద్దయింది. ఆ వెంటను పలాస్ కూడా ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. దీంతో సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వెల్లువెత్తాయి. దీంతో తన వివాహంపై స్మృతి ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు సాగాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం చాలా ముఖ్యం. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని. కానీ, వివాహం రద్దయిందని అందరికీ స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి.. ముందుకు సాగేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా. దేశాన్ని అత్యున్నత స్థాయిలో ఉంచేలా భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడతాను. నాకు మద్దతిచ్చిన అందరికీ ధన్యవాదాలు. ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది" అని పేర్కొన్నారు.

# ఉల్లికి పరిహార(స)ం

**◂ మాటల్లోనే సిఎం హామీ**

**◂ సాయం కోసం రైతుల ఎదురుచూపు**

కర్నూలు (సింధూర దర్శిని) 7 డిసెంబర్: ఉల్లికి పరిహారం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ మాటలకే పరిమితమైంది. దీంతో, డబ్బుల కోసం రైతులు ఎదురు చూడాల్సి వస్తోంది. ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 43,817 ఎకరాలు. ఈ ఏడాది 26,696 ఎకరాల్లో సాగైంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.1.50 లక్షల వరకూ ఖర్చవుతోంది. ఈ ఏడాది ఆగస్టులో కురిసిన వర్షాలకు ఉల్లి దెబ్బతినడంతో మార్కెట్లో ధర దక్కలేదు. క్వింటాలు కనిష్ట ధర రూ.501కు పడిపోయింది. కర్నూలు మార్కెట్‌కు సరుకు తెచ్చినా ధర లేక బయట తక్కువ ధరకు అమ్ముకుని వెళ్లిపోతున్నారని పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన ముఖ్యమంత్రిం మార్క్‌ఫెడ్



ద్వారా క్వింటాలు రూ.1200కు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఆ ధరకు మూడు రోజులు మాత్రమే మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. 1,226 టన్నుల మాత్రమే ఉల్లిని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడానికి వీలు లేదనే పేరుతో ఆ తర్వాత కొనుగోళ్లు ఆపేసింది. క్వింటాలు రూ.1200కు కొన్నా కూడా రైతుకు నష్టమే వచ్చింది. రైతుకు పెట్టుబడి కూడా దక్కలేదు. ఆ తర్వాత ట్రేడర్లు కొనుగోలు చేసిన ధర రూ.1200 కంటే తక్కువగా ఉంటే ఆ తేడా మొత్తాన్ని బోనస్‌గా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, ఇందుకు పలు నిబంధనలు పెట్టడంతో రైతులకు ప్రభుత్వంపై నమ్మకం కలగలేదు. దీంతో, చాలామంది రైతులు ఉల్లిని అప్పట్లో పొలాల్లోనే వదిలేశారు. పత్తికొండ మండలం ఎం.అగ్రహారానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశారు. కోత కూడా కోశారు. ధర లేదని పొలం పక్కనే పారబోశారు. అదే మండలంలోని చిన్నహుల్తికి చెందిన రైతు చెన్నయ్య కూడా రెండు ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను దున్నేశారు. దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో రైతు రేమట వలి సాహెబ్ 4.50 ఎకరాల్లో సాగు చేసిన పంట చేతికి వచ్చిన సమయానికి ఉల్లికి గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలంలోనే గొర్రెలకు వదిలేశారు. ఆ పరిస్థితుల నేపథ్యంలో ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. సెప్టెంబర్‌లో ఈ ప్రకటన చేసినా నేటికీ అమలుకు నోచుకోలేదు. ఈ పరిహారానికి ఎవరు అర్హులనే విధివిధానాలు కూడా ఖరారు కాలేదు. ఈ పరిహారం అంశాన్ని గత నెల ఏడున జిల్లా పరిషత్ సమావేశంలోనూ పలువురు ఎంపిపిలు, జడ్‌పిటిసి సభ్యులు ప్రస్తావించారు. పరిహారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. 13 వేల ఎకరాలకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా విధివిధానాలు ఖరారు కాలేదని ఉద్యాన శాఖ అధికారులు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం పరిహారం ఇస్తే అప్పులు తీర్చుకోవాలని రైతులు ఎదురు చూస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి

1.50 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశాను. దాదాపు 90 రోజులు వరకు కంటికి రెప్పలా పంటను కాపాడుకున్నాను. పంట కోత కోసే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో టాక్టర్‌తో దున్నేశాను. నాతోపాటు అనేక మంది రైతులు పంటను మేకలకు, పశువులకు వదిలేశారు. నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

%-% నాగరాజు, పెద్దహుల్తి, పత్తికొండ మండలం

### తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

ఉల్లి ధరలు పతనమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు రూ.1200కు కొంటామని చెప్పి మూడు రోజులే కొని ఆపేసింది. హెక్టారుకు రూ.50 వేలు ఇస్తామని చంద్రబాబు మాట ఇచ్చి అమలు చేయకపోవడం రైతులను మోసగించడమే. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఉల్లి రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి. హెక్టారుకు రూ.50 వేలు తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలి.

# సినిమా న్యూస్



సీతా రామం చిత్రంతో, మృణాల్ ఠాకూర్ తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటిగా స్థిరపడింది, తెలుగు రాష్ట్రాల్లో భారీ అభిమానులను సంపాదించుకుంది. గ్లామర్ మరియు అద్భుతమైన నటనా నైపుణ్యాలను మిళితం చేస్తూ, ఆమె బహుముఖ మరియు ప్రతిభావంతులైన నటిగా నిరూపించబడింది. సినిమాలకు మించి, మృణాల్ సోషల్ మీడియా సంచలనం, ఇన్‌స్టాగ్రామ్‌లో 15.3 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగి ఉన్నారు. సాధారణ చిత్రాలు, వ్యాయామ పోస్ట్‌లు మరియు తెరవెనుక క్షణాల ద్వారా మృనాల్ తన జీవితపు సంగ్రహావలోకనాలను తరచుగా పంచుకుంటుంది. ఆమె ఏది పోస్ట్ చేసినా, ఆమె ఫోటోలు త్వరగా వైరల్ అవుతాయి, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ట్రెండ్ అవుతాయి. ఆమె ఆకర్షణీయమైన రూపం, సహజ ఆకర్షణ మరియు టోన్డ్ ఫిజిక్‌తో, ఆమె అందం మరియు ప్రతిభ యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని కలిగి ఉంది. వివిధ ఈవెంట్‌లు మరియు లొకేషన్‌ల నుండి ఆమె అద్భుతమైన ఫోటోలను అభిమానులు తరచుగా మెచ్చుకుంటారు, ప్రతి ఒక్కటి ఆమె అప్రయత్నమైన చక్కదనానికి నిదర్శనం. వృత్తిపరంగా, మృణాల్ ఠాకూర్ చివరిసారిగా ది ఫ్యామిలీ స్టార్‌లో కనిపించారు మరియు ఆమె కల్కి 2898 %ూణ%లో ప్రత్యేకంగా కనిపించింది. అజయ్ దేవగన్ సరసన సన్ ఆఫ్ సర్దార్ 2, అడివి శేష్‌తో డకోయిట్, వరుణ్ ధావన్‌తో హై జవానీ తో ఇష్క్ హోనా హై మరియు సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి తుమ్ హో తో సహా ఆమె అనేక అద్భుతమైన ప్రాజెక్ట్‌లను కలిగి ఉంది. అదనంగా, ఆమె అట్లీ దర్శకత్వం వహించిన అతని రాబోయే చిత్రంలో అల్లు అర్జున్ సరసన నటించడానికి సిద్ధంగా ఉంది, పరిశ్రమలో అత్యంత ఆశాజనక తారలలో ఒకరిగా ఆమె స్థానాన్ని మరింత సుస్థిరం చేసింది.

## మెగా బాస్ శశిరేఖ సాంగ్.. గ్రేస్ అదిరింది..!

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమా నుంచి రెండో సాంగ్ రిలీజైంది. షైన్ స్క్రీన్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమా నిర్మిస్తున్నారు. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. 2026 సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ గా వచ్చిన మీసాల పిల్లకు అదిరిపోయే రెస్పాన్స్




వచ్చింది.

**మీసాల పిల్ల తర్వాత శశిరేఖ సాంగ్..**

సూపర్ హిట్ మెలోడీగా మీసాల పిల్ల సూపర్ రెస్పాన్స్ తెచ్చుకోగా సినిమా నుంచి రెండో సాంగ్ గా శశిరేఖ సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. భీంస్ నుంచి మరో బ్యూటిఫుల్ కంపోజింగ్ తో ఈ సాంగ్ వచ్చింది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ సాంగ్ ని భీమ్స్, మధుప్రియ ఆలపించారు. సాంగ్ కి తగినట్టుగా చిరు గ్రేస్ ఫుల్ డ్యాన్స్ నయనతార లుక్స్ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సాంగ్ లో అలా మెగాస్టార్ చిరంజీవి గుర్రాన్ని పట్టుకుని అలా నడిచి వచ్చే షాట్ అయితే మెగా ఫ్యాన్స్ కి పిచ్చెక్కేలా చేస్తుందని చెప్పొచ్చు. అనిల్ రావిపూడి ఈ సినిమాలో స్టోరీ, స్క్రీన్ ప్లే తోనే కాదు మెగాస్టార్ మెగా వింటేజ్ వైబ్ ని సాంగ్స్ తో కూడా చూపించేలా ఉన్నాడు. మెగా బాస్ మన శంకర వరప్రసాద్ నుంచి రెండో సాంగ్ శశిరేఖా సాంగ్ అయితే ఆడియన్స్ కి ఫుల్ జోష్ ఇచ్చింది. సాంగ్ లో చిరంజీవి కలర్ ఫుల్ డ్రెస్ లు మెగా ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తున్నాయి.

టీజర్ కి సూపర్ రెస్పాన్స్ రాగా.. మన శంకర వరప్రసాద్ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ కి సూపర్ రెస్పాన్స్ రాగా సినిమాలోని సాంగ్స్ కూడా క్రేజీగా మారాయి. మీసాల పిల్ల సినిమా సాంగ్ తో ట్రెండింగ్ లో ఉన్న మన శంకర వరప్రసాద్ నుంచి రెండో సాంగ్ గా శశిరేఖా కు కూడా రెస్పాన్స్ బాగుండేలా ఉంది. అనిల్ రావిపూడి సూపర్ హిట్ మేనియాని కొనసాగించేలా మన శంకర వరప్రసాద్ వస్తున్నాడని చెప్పొచ్చు. సంక్రాంతికి ఫుల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా అటు ఆడియన్స్ తో పాటు మెగా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇవ్వబోతుందని అంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో చేస్తున్నారు. ఇద్దరు కలిసి ఒక సాంగ్ కూడా చేస్తున్నారని టాక్. మొత్తానికి మన శంకర వరప్రసాద్ గారు సాంగ్స్ తో టాప్ ట్రెండింగ్ కొనసాగిస్తుంది. సంక్రాంతికి పోటీగా స్టార్ సినిమాలు వస్తుండగా శంకర వరప్రసాద్ డామినేషన్ చూపించేలా మంచి స్టఫ్ తో రాబోతుంది. అనిల్ రావిపూడి కూడా ఈ మూవీ విషయంలో మెగా ప్లాన్ తో వస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో కూడా డిఫరెంట్ గా ప్లాన్ చేస్తున్నారు.

## రణవీర్ 'ధురంధర్'.. అఖండ-2 వల్ల ప్లస్?



బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ లేటెస్ట్ గా నటించిన ధురంధర్ మూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. దాదాపు 17 ఏళ్ల తర్వాత హిందీ చిత్రసీమ నుంచి వస్తున్న భారీ నిడివి ఉన్న మూవీగా నిలిచింది. డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అయింది. కొన్ని చోట్ల ఎమోషన్స్ మిస్ అవ్వడం తప్ప మిగతా సినిమా అంతా బాగుందని అనేక మంది రివ్యూస్ ఇచ్చారు. ముఖ్యంగా మూవీలో రణవీర్ సింగ్ యాక్టింగ్ అదిరిపోయిందని కొనియాడారు. డైరెక్టర్.. మంచి యాక్షన్ ట్రీట్ మూవీ అంటూ ప్రశంసించారు. రన్ టైమ్ కాస్త ఎక్కువైందని, కానీ. క్లైమాక్స్ సీక్వెన్స్ సూపర్ అని నెట్టింట రివ్యూస్ చేశారు. అలా సినిమాకు మిక్స్ డ్ రివ్యూస్ వచ్చినా.. దాంతో సంబంధం లేకుండా ధురంధర్ మూవీ మంచి వసూళ్లు రాబడుతున్నట్లు తెలుస్తోంది. ఇండియాలో ఫస్ట్ డే ఓపెనింగ్స్ రూ.27 కోట్లుగా నమోదైనట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. రెండో రోజు.. తొలి రోజు కన్నా ఎక్కువ సాధించింది ధురంధర్. రూ.31 కోట్ల రాబట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సెకండ్ డే.. నైట్ షోలకు పెద్ద ఎత్తున ఆడియన్స్ తరలి వచ్చినట్లు సమాచారం. ఇప్పుడు మూడో రోజు సండే కావడంతో.. మరిన్ని వసూళ్లు సాధించేటట్లు కనిపిస్తోంది. ఎందుకంటే అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగాయి. ఓవరాల్ ఫస్ట్ వీకెండ్ కల్లా ధురంధర్ మూవీ రూ.90 కోట్ల వరకు వసూళ్లు సాధించే అవకాశం ఉందని అంచనా. విడుదలైన నాలుగు రోజులకే రూ.100 కోట్ల క్లబ్ లో సినిమా ఎంట్రీ ఇవ్వనుందని స్పష్టంగా అర్థమవుతోంది. అయితే నటసింహం బాలకృష్ణ నటించిన అఖండ-2 తాండవం మూవీ విడుదల వాయిదా పడడం.. ధురంధర్ కు బాగా కలిసొచ్చిందని చెప్పాలి. నిజానికి ధురంధర్ తెలుగు డబ్బింగ్ వెర్షన్ విడుదల అవ్వలేదు. కానీ ఈ వారం ఒక్క కొత్త తెలుగు సినిమా కూడా థియేటర్స్ లో రిలీజ్ అవ్వకపోవడంతో.. హైదరాబాద్, విజయవాడ వంటి తెలుగు నగరాల్లో ధురంధర్ కు మంచి ఆక్యుపెన్సీ కనిపిస్తోంది. దీంతో వసూళ్లు కూడా సాలిడ్ గా వస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అఖండ-2 వాయిదా.. తెలుగు స్టేట్స్ విషయంలో ధురంధర్ కు కలిసొచ్చిందని చెప్పాలి. మరి ఓవరాల్ గా ధురంధర్ ఎంతటి వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.

## జెలో 168క్యారెట్ల నెక్లెస్ డిజైన్‌కి 1800 గంటలు

భారతీయ సంస్కృతి - సాంప్రదాయం విలువ ఎంతో అంతర్జాతీయ సెలబ్రిటీలు కూడా తెలుసుకుంటున్నారు. మన దేశంలోని కుభేరుల పెళ్లిళ్లలో ప్రదర్శనల కోసం వచ్చినప్పుడు కనీసం 4 రోజుల నుంచి 7రోజుల వరకూ ఇక్కడే ఉండి, భారతీయ వెడ్డింగ్ కల్చర్ గురించి తెలుసుకుని, పెళ్లిలో ప్రదర్శనలతో అలరించి మరీ వెళుతున్నారు. వెళ్లేప్పుడు భారీగా ప్యాకేజీలు కూడా అందుకుంటున్నారు.

ఇదే కేటగిరీలో ఇంతకుముందు రిహానా, మొన్నటికి మొన్న జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ పాప్ గాయనీమణులు తమ ప్రదర్శనలతో రక్తి కట్టించారు. అలాగే అమెరికన్ షోలతో పాపులరైన కిమ్ కర్ధాషియన్-కోలీ కర్ధాషియన్ లాంటి అందగత్తెలు కూడా అంబానీల ఈవెంట్లలో మెరిసారు. కొన్ని దశాబ్దాలుగా ఈ కల్చర్ ఇలానే కొనసాగుతోంది. భారతదేశంలోని ప్రముఖుల ఇళ్లలో వేడుకల్లో నృత్యం చేసేందుకు అంతర్జాతీయ పాప్ స్టార్లు ఆసక్తిని కనబరచడం ఎప్పుడూ



చర్చనీయాంశమే.

జెలో లుక్ కి తగ్గ ఆభరణాన్ని ఎంపిక చేసుకుంది. భారతీయ మహారాణిలోని ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా అందమైన పచ్చల ఆభరణం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ ఆభరణంలో రంగు రాళ్లు చాలా ప్రత్యేకతతో ఆకట్టుకున్నాయి. 168 క్యారెట్లకు పైగా పచ్చలతో.. దాదాపు 1,800 గంటలకు పైగా సమయం తీసుకుని రూపొందించిన ఈ షో పీస్ %-%మనీష్ మల్హోత్రా జువెలరీ%-% బ్రాండ్ నుంచి ఎంపిక చేసుకున్న స్పెషల్ పీస్. రెండు విభిన్నమైన ఆకుపచ్చ రంగులతో.. చెవిపోగులు, సిగ్నేచర్ పామ్ కఫ్‌లు, డైమండ్ బ్యాంగిల్, ఉంగరంతో మహారాణినే తలపిస్తోంది జెలో. పెళ్లిలో వివాదం: నేత్ర మంతెన- వంశీ గాదిరాజు పెళ్లి వేదికపై అంతర్జాతీయ పాప్ గాయని జెన్నిఫర్ లోపేజ్ డ్యాన్సింగ్ విన్యాసాలను యూత్ అంత తేలిగ్గా మార్చిపోలేరు. అయితే జెలో ధరించిన దుస్తులు చాలా విమర్శలకు దారితీశాయి. ఉదయ్ పూర్ పెళ్లికి నిప్పంటించింది! అంటూ కొందరు సాంప్రదాయవాదులు విరుచుకుపడ్డారు. ఈ వీడియోలలో బాడీ హగ్గింగ్ డిజైనర్ దుస్తులలో జెన్నిఫర్ ఒంపు సొంపులు హైలైట్ అయ్యాయి. ఇండియన్ స్టైల్ వెడ్డింగ్ లో ఇలాంటి బోల్డ్ అవతారం సరికాదని వారించే ప్రయత్నం చేసారు. అయితే జెలోని ప్రశంసించే ఒక వర్గం మాస్ ఆడియెన్ కూడా లేకపోలేదు.

## వెంకీ సార్ వెరీ మచ్ సెలెక్టివ్..!

సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ తర్వాత వెంకటేష్ నెక్ట్స్ త్రివిక్రమ్ తో సినిమా చేస్తున్నాడు. ఇద్దరు కలిసి రెండు దశాబ్దాల క్రితం పనిచేశారు. త్రివిక్రమ్ రైటర్ గా ఉన్నప్పుడే వెంకటేష్ తో సూపర్ హిట్ ఇచ్చాడు. ఇప్పుడు ఆయన స్టార్ డైరెక్టర్ అయ్యాక ఈ ఇద్దరు కలిసి చేసే మ్యాజిక్ ఎలా ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. వెంకటేష్ త్రివిక్రమ్ కాంబినేషన్ సినిమా కోసం ఫ్యాన్స్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. హారిక హాసిని బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది.

2026 సమ్మర్ కి రిలీజ్ చేసేలా వెంకటేష్ గురూజీ ప్లాన్ చేస్తున్నారు. ఐతే ఈ సినిమా తర్వాత వెంకటేష్ నెక్స్ట్ ఏ డైరెక్టర్ తో సినిమా చేస్తాడన్న సస్పెన్స్ కొనసాగుతుంది. అసలైతే లైన్ లో దృశ్యం 3 ఉంది. వెంకటేష్ డేట్స్ ఇస్తే సినిమా పూర్తి చేయాలని మలయాళ దర్శకుడు జీతూ జోసెఫ్ ప్రయత్నిస్తున్నారు. ఆల్రెడీ మలయాళంలో మోహన్ లాల్ తో రెండు నెలల్లో సినిమా షూటింగ్ పూర్తి చేశారు.



**శైలేష్ కొలనుతో వెంకటేష్ చేసిన సైంధవ్..**

యువ దర్శకులతో వెంకటేష్ పనిచేయాలని అనుకుంటున్నారట. ఐతే శైలేష్ కొలనుతో వెంకటేష్ చేసిన సైంధవ్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆ సినిమా సక్సెస్ అయితే మరికొన్ని ప్రయోగాలు వెంకటేష్ చేసే ఛాన్స్ ఉండేది. కానీ ఆ సినిమా రిజల్ట్ వెంకటేష్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. అందుకే స్టోరీ సెలక్షన్స్ లో ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. వెంకటేష్ నుంచి ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ వస్తే చాలు అదే సంక్రాంతికి వస్తున్నాం తరహాలో సూపర్ హిట్ కలెక్షన్స్ తెచ్చి పెడుతుంది. సో వెంకీ మామ త్రివిక్రం తర్వాత ఎవరితో సినిమా చేస్తాడో తెలియదు కానీ ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తోనే రాబోతున్నారని మాత్రం అర్థమవుతుంది. త్రివిక్రం సినిమా పూర్తయ్యే సరికి వెంకటేష్ నెక్స్ట్ సినిమా ఎవరితో అన్న క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం అయితే ఆయన కథలను వింటూ సరైన స్టోరీ పిక్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRU-